క్లుప్తంగా...

విద్యార్థినులకు ఆధ్యాత్మిక విషయాలు బోధించాలి



గోల్కొండ: విద్యార్థినులకు దేశభక్తితో పాటు ఆధ్యాత్మిక విషయాలు బోధించాలని జి.పుల్లారెడ్డి విద్యా సంస్థల చైర్మన్ జి.రాఘవరెడ్డి అన్నారు. గురువారం షేక్‌పేట్‌లోని జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలల వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాల విద్యార్థినులు భక్తిగీతాలతో పాటు వివిధ దేవతల వేషధారణలో అందరిని ఆకట్టుకుంటున్నారన్నారు. అనంతరం విద్యార్థినుల బృందం, అధ్యాపకుల బృందం కలిసి కళాశాల వినాయకుడి లడ్డూను సంయుక్తంగా లక్ష రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి విద్యా సంస్థల వైస్ చైర్మన్ జి.శ్రీవిద్యారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

వివక్ష లేకుండా అభివృద్ధి పనులు

గోల్కొండ: వివక్షకు తావులేకుండా కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయిస్తున్నానని ఎమ్మెల్యే కౌసర్ అన్నారు. గురువారం ఆయన టోలిచౌకి మిరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో మజ్లిస్ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గోల్కొండ, టోలిచౌకి, నానల్‌నగర్, లంగర్‌హౌజ్ ప్రాంతాల మజ్లిస్ ఏరియా కమిటీ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించడానికి తాను ప్రత్యేక కార్యాచరణను అవలంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, మజ్లిస్ నాయకుడు సయ్యద్ జబ్బార్ తదితరులున్నారు.

నిమజ్జనోత్సవానికి రౌండ్ ది క్లాక్ సేవలు



సమావేశంలో టీఎస్ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ స్వామి రెడ్డి, సీజీఎం చక్రపాణి

చార్మినార్: నిమజ్జనోత్సవాల సందర్భంగా ఎక్కడ ఎలాంటి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలుగకుండా తమ సిబ్బంది రౌండ్ ది క్లాక్ విధినిర్వహణలో ఉన్నారని..ఇప్పటి వరకు ఎక్కడ ఎలాంటి అవాంతరాల ఫిర్యాదులు అందలేదని టీఎస్ఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ స్వామిరెడ్డి అన్నారు. గురువారం ఆయన సంబంధిత సీజీఎం చక్రపాణితో కలిసి పాతబస్తీలో ప్రధాన నిమజ్జనోత్సవ ఊరేగింపును పరిశీలించారు. చార్మినార్ సీబీడీ ఏడీఈ కార్యాలయంలో తిష్ట వేసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దక్షిణ మండలం పరిధిలో వినాయక ఉత్సవాల సందర్భంగా దాదాపు రూ.75 లక్షల నిధులో అత్యవసరమైన పనులను పూర్తి చేయించామన్నారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఖ్వాజా అబ్దుల్ రెహ్మాన్, చార్మినార్ డీఈ లింగయ్య, ప్రాజెక్ట్స్ డీఈ రమణారావు పాల్గొన్నారు.

ముగిసిన మట్టి గణపతి నిమజ్జనోత్సవం



చార్మినార్: గంగా మట్టితో తయారు చేయించి ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ నిమజ్జనోత్సవం మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో జరిగాయి. 108 కలశాలతో పాటు 11 రకాల పండ్ల రసాలు, 54 రకాల సుగంధ ద్రవ్యాలు, వివిధ రకాల పూలు, పాలు, పెరుగు, తేనే.. ఇలా పంచామృతాలతో మట్టి వినాయక విగ్రహానికి ప్రతిష్ఠించిన చోటే నిమజ్జనోత్సవం పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య తెలిపారు. రమేష్, మధుసూదన్ యాదవ్, అనంతోజ్ హన్స్‌రాజ్, ధన్ను, ఆదిత్య, చలువాది శ్రీకాంత్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న మహిళా పోలీసుల నృత్యాలు



చాంద్రాయణగుట్ట: వినాయక నిమజ్జనోత్సవ ఉత్సవాల్లో భాగంగా పాతబస్తీలో మహిళా పోలీసులు నృత్యం చేయడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ ముందు గణనాథుడి ముందు మహిళా భక్తులు నృత్యాలు చేస్తూ.. అదే సమయంలో అక్కడే విధి నిర్వహణలో ఉన్న మహిళా కానిస్టేబుళ్లను నృత్యాలు చేయాలని ప్రోత్సహించారు. దీంతో వారు సైతం నృత్యాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్‌గా మారింది.

బైబై గణేశా..

గణనాథుల నిమజ్జనోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. పాతబస్తీ శివారు ప్రాంతమైన బాలాపూర్ నుంచి బయలు దేరిన ప్రధాన శోభాయాత్ర బార్కాస్, చాంద్రాయణగుట్ట, శాలిబండ, మక్కా మసీదు, చార్మినార్, మదీనా, నయాపూల్, మొజంజాహీ మార్కెట్ ద్వారా హుస్సేన్‌సాగర్ వరకు కొనసాగింది. అలాగే దక్షిన పశ్చిమ మండలం, దక్షిణ తూర్పు మండలాల నుంచి వచ్చిన వినాయక విగ్రహాలు మొజంజాహీ మార్కెట్ వద్ద పాతబస్తీ నుంచి వచ్చిన ప్రధాన ఊరేగింపులో కలిసి ట్యాంక్‌బండ్ వైపు కదిలాయి.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.. గణనాథుడికి వీడ్కోలు పలుకుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ధార్మిక్ ఉత్సవ సమితి వేదికపై మాధవిలతను సన్మానించిన శివకుమార్‌యాదవ్



ఎంజే మార్కెట్ వద్ద...



బజార్‌ఘాట్‌లో వినాయకుడిని దర్శించుకున్న రాహుల్ సిప్లిగంజ్



పూజల్లో శ్రీకాంత్‌చారి తదితరులు

ఎంజేమార్కెట్ వద్ద శోభాయాత్రను సందర్శించిన మంత్రి తలసాని, ఆనంద్‌కుమార్ గౌడ్



గోల్కొండలో ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తదితరులకు సన్మానం



ఎంజేమార్కెట్‌లో..బెజిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో..



ధూల్‌పేట్‌లో.. మాజీ కార్పొరేటర్లు ముఖేష్ సింగ్, పరమేశ్వరీ సింగ్



పురానాపూల్‌లో ఇన్‌స్పెక్టర్ అశోక్‌ను సన్మానిస్తున్న శంకర్‌రావ్, రాజేందర్ పరిషాద్ జైస్వాల్



బాంజావాడి బాలమిత్ర మండలి అసోసియేషన్‌లో..



చార్మినార్ వద్ద స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ రాజ్‌మోహన్, మాజీ కార్పొరేటర్ మహ్మద్ గౌస్



గణపతి నిమజ్జనోత్సవంలో చిన్నారులు..



గుడిమల్కాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుడు జీవన్ సింగ్, బంగారి ప్రకాష్, తూమ్‌కుంట అరుణ్‌కుమార్



పరంధాములును సన్మానిస్తున్న నరహరిచారి, శ్రీనివాస్‌గుప్తా తదితరులు



కుందన్‌లాల్ జైస్వాల్ సిరిమోనియా వేదిక ద్వారా స్వాగతం పలికిన రాజేందర్ పరిషాద్ జైస్వాల్



భాగ్యనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో..

నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం



స్వాగతం పలుకుతున్న పంకజ్ కుమార్ అగర్వాల్, ప్యారసాని వెంకటేష్



గోషామహల్ వద్ద.. నందకిశోర్ వ్యాస్ బిలాల్



వెంకటేశ్వర్‌నగర్ వద్ద.. రవీందర్ గుప్తా తదితరులు



రూ.2,01000లకు లడ్డూను దక్కించుకున్న ఉడుముల రాకేష్

దూద్‌బౌలీలో లడ్డూ దక్కించుకున్న మజ్లిస్ పార్టీ నాయకుడు రాజేశ్వర్‌రావు



తాళ్లగడ్డ నుంచి భజనలు చేస్తూ వినాయకసాగర్‌కు తరలుతున్న దృశ్యం



శాలిబండ వద్ద స్వాగతం పలుకుతున్న అక్కన్న మాదన్న ఆలయ కమిటీ ప్రతినిధులు



తాగునీటిని అందజేస్తున్న వాటర్‌వర్క్స్ డీజీఎం శ్రీనివాసరావు, రమేష్



కార్వాన్‌లో లడ్డూను సొంతం చేసుకున్న వారితో బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ తదితరులు



అబిడ్స్ చర్మాస్ వద్ద..



గోల్కొండ బంజారా దర్వాజ నుంచి..



లంగర్‌హౌస్‌లో రూ.1,19000కు లడ్డూను దక్కించుకున్న యశ్వంత్, పాల్గొన్న గణేష్, ప్రభాకర్‌రెడ్డి



రూ.85 వేలకు లడ్డూను దక్కించుకున్న డీసీఎం మహేష్



ఆసిఫ్‌నగర్ జగదాంబనగర్‌లో లడ్డూను దక్కించుకున్న రఘుకాంత్‌చారి



చార్మినార్ వద్ద వినాయక విగ్రహంతో యువకులు



ఫతేదర్వాజలో రూ.101001లకు లడ్డూ దక్కించుకున్న అంచి అనీల్



మీరాలంమండిలో లడ్డూను సొంతం చేసుకున్న కోటిరెడ్డి



ఆగాపురా నుంచి నడుచుకుంటూ వినాయకసాగర్‌కు తరలిన భక్తులు



అల్లాపూర్‌లో..

'శోభాయాత్రకు అన్ని ఏర్పాట్లు చేశాం'



చార్మినార్ వద్ద నిమజ్జనోత్సవ శోభాయాత్రను పరిశీలిస్తున్న మంత్రి తలసాని

చార్మినార్: నిమజ్జనోత్సవ శోభాయాత్రకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పాతబస్తీ నుంచి కొనసాగే వినాయక నిమజ్జనోత్సవ శోభాయాత్రను పురస్కరించుకుని ఆయన గురువారం చార్మినార్ వద్దకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో బందోబస్తు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీ శివారు ప్రాంతమైన బాలాపూర్ నుంచి పాతబస్తీ ద్వారా హుస్సేన్‌సాగర్ వరకు కొనసాగే ప్రధాన ఊరేగింపు సాఫీగా జరుగుతోందన్నారు. అదేవిధంగా నగర పోలీస్ కమిషనర్ సీపీ ఆనంద్‌తో పాటు దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, దక్షిణ తూర్పు మండలం డీసీపీ సీహెచ్. రూపేష్ తదితరులు బందోబస్తును పర్యవేక్షించారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కురుమ సంఘం

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం అధ్యక్షతన ఎమ్మెల్యేను కలిసి సంఘం నూతన భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ... కురుమ సంఘం భవనం నిర్మాణంతోపాటు స్థల విషయమై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. త్వరలో భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. అన్ని కులాలు, మతాలను సమానంగా చూస్తు పేదల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్‌కుమార్ కురుమ, ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్ కుమార్, మల్లేష్ కురుమ, పి.రమేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణ్ కుర సంయుక్త కార్యదర్శి కె.సత్యనారాయణ కురుమ, ఆర్గనైజర్ సెక్రటరీ సత్యనారాయణకురుమ, కోశాధికారి ఎస్.వితలయ్యకురుమ, కార్యదర్శులు సురేందర్ కురుమ, బాబురావు, అల్లి శ్రీశైలం, బాలరాజు, శ్రీశైలం, కృష్ణయ్యకురుమ, సలహాదారులు పి.ఆనంతరాజు, మాణిక్యం, కార్యవర్గ సభ్యులు జగదీష్, వెంకటేశం, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT: SHADNAGAR
O.S.No. 376 OF 2022

Between:
Saber Unissa Begum & others ...Plaintiffs
AND
Mohammed Amjadullah Shareef & others ....Defendants

To:
1. Mr. Mohammed Amjadullah Shareef, S/o Late Mohammed Burhan Shareef, R/o H.No. 18-5-596, Aliabad, Hyderabad, T.S.
2. Mr. Mohammed Azeemullah Shared, S/o Late Mohammed Burhan Shareef, R/o H.No. 18-5-596, Aliabad, Hyderabad, T.S.

This is to inform You that my clients Smt. Saber Unissa Begum and 09 others have filed the above suit for partition, Declaration and injunction against You No.1 & 2 & Chowlapally Srinivas Reddy. In the above suit You are Defendants No.1 and 2. The Hon'ble court posted the above suit for your appearance on 17-10-2023.
Therefore, please be present either in person or through your counsels on 17-10-2023 at 10:30 a.m. before the Hon'ble court, failing which the matter will be decided as per law.
//BY ORDER OF COURT//

Sd/- **M/s. GLOBAL LAW CO.**
Rep. by: M.A. QUADEER
Advocate
H.No. 16-7-142, Malakpet, Azampura Chaman, Hyderabad-500024. T.S., Cell: 9701537450